సర్క్యులర్ నెం. : 08/ఎస్.పి./ఎ.పి./ఇచ్చుట-క్షమించుట తేది : 16-03-2022

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆరాధనా దినోత్సవం

## "ఇచ్చుట - క్షమించుట" సాధనా మాసము

సాయి సోదర సోదరీమణులకు సాయిరాం,

తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా స్వామి వారి అనుగ్రహ ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులందరిపైన ఎల్లవేళలా సంపూర్ణంగా దండిగా ఉండాలని కోరుకుంటూ మీ అందరికీ "శ్రీ శుభకృత్" నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో సభ్యులు, భక్తులు, సాధకులు, ప్రతి సంవత్సరం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆరాధనా ఉత్సవములకు నెల రోజులు ముందునుండి **"ఇచ్చుట-క్షమించుట"** అనే సాధన చేయుచున్నాము. అదే విధముగా ఈ సంవత్సరము కూడా అఖిలభారత శ్రీ సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు శ్రీ నిమీష్ పాండ్య గారి సర్క్యులర్ నెం.: 10/2022, ప్రకారం 2022 మార్చి 24 గురువారం నుండి 2022 ఏప్రిల్ 24, ఆదివారం వరకు నెలరోజులు "ఇచ్చుట-క్షమించుట" సేవా సాధనలో స్వామి వారి యెడల భక్తితో శ్రద్ధగా పాల్గొని, మన మనస్సులను బాబా వారి దివ్య వైభవంతో నింపుకొని, నిరంతర నామస్మరణతో గడుపుదాము. దానివల్ల మన లోపల, బయట పరిమళాలు వెదజల్లే పూలల్లో, పచ్చని చెట్లల్లో, కొండల్లో, ఎడారుల్లో, నదులలో, సముద్రాలలో చంద్రునిలో మరియు పంచభూతములలో (భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము) అంతటా అణువణువునా విశ్వవ్యాప్తంగా నిండియున్న శ్రీ సత్యసాయి భగవంతుణ్ణి మనం కృతజ్ఞతాపూర్వకంగా ఆరాధించినవారమౌతాము. తద్వారా మనం స్వామివారిపట్ల మనకు గల భక్తిని మరింత ధృడపరచు కొందాము. స్వామివారు నేర్పిన ప్రేమ – సేవ – విజ్ఞత – విచక్షణ లను మరింత పట్టుదలతో అమలు పరచి నేను అనే భావం నుండి సాయి అనే భావానికి ప్రయాణిద్దాము. అందుకోసం ధృఢ నిశ్చయంతో ఈ నెలరోజులు మనకు మనం నిజమైన సత్యసాయి భక్తులుగా తీర్చిదిద్దుకొందాము. కావున మనమందరమూ (భజనమండలి, సమితి నందు ఉన్న సంస్థ సభ్యులు మరియు భక్తులు) వ్యక్తిగతంగాను, సామూహికంగాను నిశ్శబ్ధంగా ఈ దివ్య కార్యక్రమంలో పాల్గొని "వ్యక్తిగత పరివర్తన నుండి ప్రపంచ పరివర్తనకు" దోహదం చేద్దాము. ఈ కార్యక్రమం, 30 రోజులు కార్యక్రమమే అయినా, ఆ తరువాత ఇది మనకు తప్పకుండా దివ్యజీవిత మార్గమగుటలో ఏమాత్రము సందేహములేదు.

(Contd..2)

R Lakshmana Rao - State President, SSSSO AP

9440168606 | Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001. | sp.ap@sssoindia.org rlaxmanarao@rediffmail.com

ఈ నెల రోజులు దీక్షగా పాటించవలసిన సాధనా అంశములు జతపర్చబడినవి. ఈ విషయంలో జిల్లా స్థాయిలో గాని, సమితి/భజనమండలి స్థాయిలో గాని ఏమైనా సందేహములుంటే తీర్చుటకు, సాధనా అంశములను అమలు జరుగుటలో సహాయ పడేందుకు రెండు జిల్లాలకు ఒక రాష్ట్ర సమన్వయకర్తకు బాధ్యత ఇవ్వటం జరిగింది. ఆ వివరాలు కూడా జతపర్చడమైనది. ప్రతి రోజు సాధననా అంశములు వాట్సాప్ ద్వారా కూడా పంపించబడతాయి.

| రాష్ట్రసమన్వయకర్త | ఫోన్ నెంబర్ | జిల్లాలు |
|---|---|---|
| 1) శ్రీ వి. సుబ్బారావు | 9866439081 | విజయనగరం, పాడేరు. |
| 2) శ్రీమతి కె. కిరణ్ కుమారి | 8500078146 | తూర్పుగోదావరి, కడప |
| 3) ప్రొ॥ వి. శకుంతల | 9440639988 | విశాఖపట్నం, అనంతపురం |
| 4) శ్రీమతి ఎన్. ఉషారాణి | 9440118961 | కృష్ణ, కర్నూలు |
| శ్రీమతి స్నేహలత | 9703947567 | |
| 5) కు. సాయి అరుణ | 9866623706 | శ్రీకాకుళం, నెల్లూరు |
| 6) బి.వి.ఎస్.టి. సాయి | 9849084195 | గుంటూరు, ప్రకాశం |
| కె. సాయి ప్రదీప్ | 9848127990 | |
| 7) శ్రీ టి. మధుసూదనరావు | 9493300488 | పశ్చిమగోదావరి, చిత్తూరు. |

**గమనిక :** రాష్ట్ర కోఆర్డినేటర్‌లు వారికి కేటాయించిన జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల ద్వారా 23-03-2022 లోగా ఆన్‌లైన్‌లో సమావేశము నిర్వహించి, జిల్లా మరియు సమితి పదాధికారులతో సదరు ప్రోగ్రామ్‌పై సవివరముగా చర్చించకోరుతున్నాము.

అందరకీ ధన్యవాదములు
జై సాయిరాం.

**సదా శ్రీ సత్యసాయి భగవానుని సేవలో**

**(ఆర్.లక్ష్మణరావు)**
**రాష్ట్ర అధ్యక్షులు**

R Lakshmana Rao - State President, SSSSO AP

9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@sssoindia.org
rlaxmanarao@rediffmail.com

**వ్యక్తిగత సాధన :**

1) ప్రతిరోజు ఉదయం 5 గం.లకు 21 సార్లు ఓంకారం, అనంతరం సుప్రభాతం, జ్యోతి ధ్యానం

2) 21 సార్లు సాయి గాయత్రి / వేదగాయత్రి జపం, **"ఓం శ్రీ సాయిరాం"** నామ జపం

3) "సమస్తలోకా: సుఖినోభవంతు" 11 సార్లు

4) ఇంటివద్ద – పక్షులకు / పశువులకు త్రాగునీరు ఏర్పాటు

5) సాయి సాహిత్య పఠనం / స్వామి వారి దివ్య ప్రసంగ శ్రవణము

6) దీక్షాప్రార్థన మరియు ప్రతిరోజు లిఖితనామజపం

7) మృదుమధుర భాషణం

8) "ఆనందమే సాయి భజన" సాధన

9) ప్రతిరోజు పిడికెడు బియ్యం తీసి నారాయణసేవకు వినియోగించుట

**సమితి / భజనమండలి స్థాయిలో చేయవలసిన సాధన**

1) గ్రామ సేవ నిర్వహించుట

2) నారాయణసేవ జరుపుట (నిర్వహించవలసిన విధానం క్రింద ఇవ్వబడినది)

3) అమృతకలశముల పంపిణీ

4) వారంలో ఒకసారి సమితి / భజనమండలిలో భజన అనంతరం 10 ని.లు లోపు **"ఇచ్చుట-క్షమించుట"** అంశానికి సంబంధించి లఘు ప్రసంగం.

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@ssssoindia.org
rlaxmanarao@rediffmail.com

ప్రతి రోజు తీసిన గుప్పెడు బియ్యం ఉపయోగించి రాష్ట్రం అంతటా నిత్యనారాయణ సేవ సమితి/భజనమండలి స్థాయిలో క్రింద ఇచ్చిన తేదీల ప్రకారం కనీసం 9 మందికి నారాయణసేవ నిర్వహించుట.

| <u>వారం</u> | <u>జిల్లాలు</u> | <u>తేదీలు</u> |
|---|---|---|
| సోమవారం | శ్రీకాకుళం, ప్రకాశం | 29/3, 5/4, 12/4, 19/4 |
| మంగళవారం | విజయనగరం, నెల్లూరు | 28/3, 4/4, 11/4, 18/4 |
| బుధవారం | విశాఖపట్నం, చిత్తూరు | 30/3, 6/4, 13/4, 20/4 |
| గురువారం | కృష్ణా, కడప | 24/3, 31/3, 7/4, 14/4, 21/4 |
| శుక్రవారం | తూర్పుగోదావరి, కర్నూలు | 25/3, 01/4, 8/4, 15/4, 22/4 |
| శనివారం | పశ్చిమగోదావరి, అనంతపురం | 26/3, 02/4, 9/4, 16/4, 23/4 |
| ఆదివారం | గుంటూరు, పాడేరు | 27/3, 3/4, 10/4, 17/4 |

నిత్య నారాయణసేవ పైన తెలిపిన రోజులలో ఆయా జిల్లాలలో నిర్వహించిన యెడల, నెలరోజులూ ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట నారాయణ సేవ నిర్వహించినట్లగును. సమితి/ భజనమండలి స్థాయిలో వారానికి ఒక్కసారి కనుక కొంత మంది భక్తుల ఇళ్ళవద్ద తయారుచేసి సమితి/భజనమండలిలో ప్రత్యక్షంగా నారాయణసేవ చేసిగాని లేదా ప్యాకింగ్ చేసి నారాయణులకు అందజేయుటద్వారా గాని ఈ సేవ నిర్వసహించవచ్చు.

జై సాయిరాం.

**సదా శ్రీ సత్యసాయి భగవానుని సేవలో**

**(ఆర్.లక్ష్మణరావు)**
**రాష్ట్ర అధ్యక్షులు**

R Lakshmana Rao - State President, SSSSO AP

9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@sssoindia.org
rlaxmanarao@rediffmail.com